# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 23 జూన్ 2024

పేజీలు : 8


## కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూన్ 22)ఇటీవల అమెరికాలో జరిగిన 18వ ఆట మహాసభలు ముగించుకొని భారతదేశానికి వచ్చిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శనివారం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో తెలంగాణ మొట్ట మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసీఆర్) ను మర్యాదపూర్వకంగా కలిశారు.

### చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ ప్రాంతం అభివృద్ధి కోసం

# నిరంతరం కృషి చేస్తా....



- అభివృద్ధే తమ లక్ష్యం
- కేంద్ర మంత్రి పదవులపై ఆశ పెట్టుకోలేదు
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

తాండూరు,మేజర్‌న్యూస్(జూన్ 22)ఃచేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతానని చేవెళ్ల నియోజకవర్గం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు. కేంద్రంలోని మంత్రి పదవులపై బీజేపీ రాష్ట్ర పదవులపై తానకు ఆశ లేదని,ఆ ప్రయత్నంలో తాను లేనని ఆయన అన్నారు.తాండూరు పట్టణానికి శనివారం నాడు విచ్చేసిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు.బీజేపీ పార్టీ నుంచి ఎంపీ గా గెలుపొందానని ప్రతిఒక్కరు తన గెలుపు కోసం శ్రమించి గెలిపించారని ఆయన అన్నారు.అన్ని అనుభవం ఉన్న వారిని పార్టీ అధిష్టాన వర్గం ఎంపిక చేస్తుందని,పదవుల కోసం ఎవరు ప్రయత్నించవలసిన అవసరం లేదని కొండా పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ముక్యంగా తెలంగాణ ప్రాంతంలో కూడా బీజేపీ గాలి బాగా విస్తోందని ఆయన వెల్లడించారు.దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం తనను ఎంతగాను ఆకర్షించిందని, అదే బాటలో తను ముందుకు సాగుతున్నారని చెప్పారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీగా ఉన్నప్పుడే స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,అప్పట్లో ఒక ట్రక్కు నుంచి ముప్పై గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు శుభ్రం చేసి కార్యక్రమం చేపట్టడం జరిగిందని,ఇప్పుడు ఏడూ ట్రక్కులతో 110 గ్రామాల్లోని స్కూళ్లల్లో స్వచ్ఛత కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు,ఇప్పుడు తాజాగా తాండూరు పట్టణంలో ఎనిమిదోవ ట్రక్కును ప్రారంభించడం జరిగిందని చెప్పారు. వచ్చే ఐదేళ్లలో చేవెళ్ల పార్లమెంట్ పరుధిలోని అన్ని గ్రామాలకు ట్రక్కు సేవలను విస్తరించి పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయలుగా మార్చడమే తమ లక్ష్యం అని ఇందుకుగాను సీఎస్ఆర్ అనే సంస్థను భాగస్వామ్యం చేయాలి అనుకుంటున్నట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు. యాలాల మండలం జుంటిపల్లి లో గలా సాగునీటి ప్రాజెక్ట్ ను మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని,దింతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని,ఈ విషయం గురించి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. త్వరలో మరమ్మత్తులు కవచ్చునని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీ కొండా వెంట యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, బీజేపీ రాష్ట్ర నేత ఉప్పరి రమేష్ కుమార్,జిల్లా బీజేపీ నేతలు కృష్ణ ముదిరాజ్,సాహు శ్రీలత,లలిత,మల్లేశం,భద్రేశ్వర్,గాజుల శాంతు,కృష్ణ,కిరణ్, తదితరులు ఉన్నారు.

# మూడు నెలల క్రితం అదృశ్యం...!

- ప్రియుడే హత్య చేసి పూడ్చిపెట్టిన వైనం
- కేసు నిర్లక్ష్యం చేసిన పోలీసులు
- నిందుతుడిని మేమే పట్టించామన్న.బంధువులు





షాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 22): షాబాద్ మండల కేంద్రము లో అక్రమ సంబంధ అనుమానం ఒక మహిళా ప్రాణం తీసిన సంఘటన జరిగింది.వివరాల్లోకి వెళితే...హజ్ పల్లి గ్రామానికి చెందిన సాదుల సత్తయ్య షాబాద్ లోని కోలేబరేట్ వెంచర్ లో వాచ్ మేన్ గా పని చేస్తున్నాడు. షాబాద్ గ్రామానికి చెందిన తోంట సంతోష (35 సం ) భర్త రామస్వామి 5 సం ల క్రితం మరణించాడు.దీనితో సత్తయ్య పాత పరిచయం తో గత 2 సంవత్సరాలుగా సంతోష తో అక్రమ సంబంధ కొనగిస్తున్నాడు. మార్చ్ 28 తేదీన సాయంత్రం సత్తయ్య ని కలవడానికి వెళ్ళగా నువ్వ మరో వ్యక్తితో వుంటున్నవని నన్ను కలవడం లేదనే కోపంతో కర్రతో తలపై కొట్టడంతో అక్కడే పడి మరణించింది.వెంటనే పక్కనే వున్న కాలువలోకి తీసుకెళ్ళి గుంత తీసి పాతిపెట్టాడు.సంతోష బావకి సత్తయ్య పై అనుమానం రావడంతో పోలీసులకి సమాచారం అందించారు. సంతోష బావ మాట్లాడుతూ...మార్చ్ నెలలో షాబాద్ పోలిస్ స్టేషన్లో కుమారుడు సంతోష్ తో కంప్లెట్ ఇచ్చిన పట్టించుకోలేదని అన్నాడు.ఎప్పుడు అడిగినా వెతుకుతున్నాం అనే చెప్పాడు తప్ప ఎటువంటి సమాచారం అందించలేదని అన్నాడు.జూన్ 21 తేదీ నాడు అతని ఇంట్లో నుండి నేనే అతన్ని పట్టుకున్నానని తెలిపాడు.మృతదేహానికి అడిషనల్ డి జి పి విజయ్ కుమార్,ఉస్మానియా వైద్య బృందం ముందు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.నిందుతున్ని పోలీసులు రిమాండుకు తరలించారు.



### మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత విహారి హోమ్స్‌లో

## శిలాఫలకాలు తప్ప తట్టెడు మట్టిపోయలేదు

- గతుకుల రోడ్లు, తాగునీటి ఎద్దడి, డ్రైనీజీ సమస్యలతో కాలనీ వాసుల ఇబ్బందులు – ఏడాదికి 20లక్షల వరకు పన్నులు కడుతున్న కాలనీలో మూడు రూపాయల పనిచేయలేరు
- విలేకర్ల సమావేశంలో విహారి హోమ్స్ కాలనీ వాసుల ఆవేదన



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 22) : తమ కాలనీలో శిలాఫలకలు తప్ప పనులు జరగడం లేదని, గుంతలమయమైన రోడ్లతో కాలనీకి చెందిన ఓ మహిళ అబార్షన్ ఆయిన దురదృష్టకరమైన సంఘటన జరిగిన మున్సిపాలిటీ వారికి తమ సమస్యలు పట్టక పోవడం విచారకరమని విహారి హోమ్స్ కాలనీ అధ్యక్షుడు కె.ప్రభాకర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ఇస్మాయిల్ ఖాన్ గూడ విహారి హోమ్స్ కాలనీలో కాలనీ పెద్దలు, అసోసియేషన్ సభ్యులతో కలసి శనివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కాలనీలో దాదాపు 300 ఇండ్లు ఉన్నాయని, అందులో దాదాపు 500 మంది ఓటర్లు ఉన్నారని, కాలనీలో ప్రధానంగా గతుకుల రోడ్డు, భూగర్భ డ్రైనేజీ సమస్య, తాగు నీటి సమస్యలతో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. సమస్యల పై ప్రశ్నించిన ప్రతి సారి స్థానిక కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్, మున్సిపాలిటీ అధికారులు ఇప్పుడు అప్పుడు అంటూ కాలం గడుపుతూ వచ్చారని, చివరికి నిధులు లేవంటూ చేతులెత్తేశారని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో పలు అభివృద్ధి పనుల శిలాఫలకు వేసి కొబ్బరికాయలు కొట్టి ఏళ్ళు గడుస్తున్న ఒక్కపని సాగలేదని, నిధులు లేనిది శిలాఫలకు ఎందుకు వేయాల్సి వచ్చిందని వారు ప్రశ్నించారు. మున్సిపాలిటీ ఏర్పడిన నుండి కాలనీలో తట్టెడు మట్టి పోయలేరని, కాలనీ నుండి ప్రతి సంవత్సరం దాదాపు 20లక్షల వరకు మున్సిపాలిటీ పన్నులు కడుతున్నామని, మేము కుడుతున్న పన్నుల నుండి కొంతైన కాలనీ మౌలిక సమస్యలు పరిష్కారానికి కేటాయించిన భాగుండునని, కాలనీలో గతుకుల రోడ్డుతో కాలనీకి చెందిన ఓ మహిళా అబార్షన్ కావడం రోడ్డు దుస్థితికి అద్దం పడుతుందని, కాలనీలో పారిశుధ్యం, వీది దీపాల నిర్వాహణతో పాటు ప్రతి సమస్యను కాలనీ వాసుల సహకారంతో అసోసియేషన్ మాత్రమే చూసుకుంటుందని తెలిపారు. మేము ఓట్లకోసం మాత్రమే నాయకులకు పనికి వస్తున్నాము తప్ప కాలనీ సమస్యలు ఎవరికి పట్టడం లేదని, ఇప్పటికైన మున్సిపాలిటీ అధికారులు స్పందించి కనీస మౌలిక సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని మీడియా ద్వారా కోరారు. లేదంటే మా కాలనీలో సమస్యల పరిష్కారానికి ఎంత వరకైన పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, అసోసియేషన్ సభ్యులు బాజీ రావు, ముకుంద రెడ్డి, వర్మ, విజయ్ కుమార్, నాయుడు, బాల సుబ్రమణ్యం, చారీ, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.



# డెంటల్ హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజ నరసింహ

## - నగరంలో ఇది ఆరో హాస్పిటల్







హైదరాబాద్, మేజర్ న్యూస్: అత్యాధునిక డెంటల్ కేర్ కు ప్రసిద్ధి చెందిన డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్‌ను హైదరాబాద్‌లోని పుప్పాలగూడలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక డెంటల్ కేర్ హాస్పిటల్‌ను ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ హాస్పిటల్ అంచెలంచెలుగా ఎదిగి ఈరోజు జంట నగరాలలో విస్తరించి ఉందన్నారు. 2013లో మాదాపూర్ బ్రాంచ్, 2014 లో ఇంకో బ్రాంచ్ ఓపెన్ చేశానని తెలిపారు. ఇప్పుడు ఈ బ్రాంచ్ అన్నారు. రోగులకు మంచి సర్వీసు అందజేస్తారని చెప్పారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ ఈ కుటుంబం అంతా ఈ వృత్తిలోనే ఉందన్నారు. తెలంగాణాలో ఉన్న ప్రముఖులు అందరూ ఈ డెంటల్ క్లినిక్ కు వెళ్తుంటారన్నారు. గవర్నర్, ముఖ్యమంత్రులు ఈ హాస్పిటల్‌కు వస్తూ ఉంటారన్నారు. అందరికీ అందుబాటు ధరలతో ఈ క్లినిక్ ఉంటుందన్నారు. అత్యున్నత సాంకేతికతతో చికిత్స అందజేస్తున్నారని తెలిపారు. ఇతర జిల్లాల్లో కూడా నాణ్యమైన దంత సంరక్షణ క్లినికల్ ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకుడు, సీఎండీ ఎమ్ఎస్ గౌడ్ మాట్లాడుతూ యాభై ఐదు సంవత్సరాల క్రితం డెంటల్ క్లినిక్ ఏర్పాటు చేసినప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నానని చెప్పారు. అంతర్జాతీయ డెంటల్ కాన్ఫరెన్స్ లకు వెళ్లినప్పుడు అక్కడ చూసిన ఆధునిక టెక్నాలజీలను హాస్పిటల్కు తెచ్చేవాడినని తెలిపారు. కొత్త టెక్నాలజీ, కొత్త టెక్నిక్స్ ప్రవేశపెట్టానన్నారు. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నామని తెలిపారు. నగరంలో ఇది ఆరో హాస్పిటల్ అన్నారు. హైదరాబాద్‌లో డిజిటల్ డెంటల్ ప్రాక్టీస్‌లో ముందంజలో ఉందన్నారు. పేషెంట్ కేర్, డెంటల్ ట్రీట్‌మెంట్ కచ్చితత్వం కోసం ఏఐని ఉపయోగిస్తున్నామని తెలిపారు. కోటి, సికింద్రాబాద్, బంజారా హిల్స్, మాదాపూర్, గచ్చిబౌలిలో హాస్పిటల్స్ కలవన్నారు. ఈ హాస్పిటల్ ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా సమకాలీన, అధునాతన దంత సంరక్షణ అందిస్తుందన్నారు. అత్యంత అనుభవజ్ఞులైన దంత వైద్య నిపుణులు ఉన్నారన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్ ఆర్థోడాంటిక్స్, డెంటో ఫేషియల్ ఆర్థోపెడిక్స్ సీఈవో డాక్టర్ స్నిగ్ధా గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్1967 నుంచి దంత సంరక్షణలో అగ్రగామిగా ప్రసిద్ధి చెందిందన్నారు. దక్షిణ భారతదేశంలో దంత పరిశ్రమకు అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసిన గొప్ప చరిత్రను కలిగి ఉందన్నారు. వివిధ అత్యాధునిక సాంకేతికతలను అమలు చేయడంతో 1967 నుంచి ఆవిష్కరణ పట్ల మా నిబద్ధత కనిపిస్తుందన్నారు. 1984లో కాస్మెటిక్ డెంటిస్ట్రీని ప్రవేశపెట్టడం, 1990లో డెంటల్ లేజర్‌లు, 1998లో ఇంప్లాంట్లు, 2015లో క్లియర్ అలైనర్‌లు ప్రవేశపెట్టమని తెలిపారు. దంత సంరక్షణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పామని చెప్పారు. తెలుగు రాష్ట్రాలలో తరతరాలుగా చిరునవ్వులు చెందించడంలో ముందంజలో ఉన్నామన్నారు. దంత సంరక్షణలో అగ్రగామి డాక్టర్ ఎంఎస్ గౌడ్ అన్నారు.

డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్ విభిన్న దంత అవసరాలు తీర్చనుందన్నారు. ఐటెరో ఎలిమెంట్ 5డీ ప్లస్ స్కానర్‌లు, ట్రియోస్ 5 స్కానర్‌లు, 3డీ ప్రింటర్లు, సీఏడీ–సీఏఎం ఆధారిత ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి కచ్చితమైన రోగ నిర్ధారణ చేయనుందని చెప్పారు. దంత సంరక్షణలో ఏఐ సాంకేతికతను సమగ్ర పరచడం, రోగి సౌలభ్యం, చికిత్స ఫలితాలు వంటి అధునాతన పద్ధతులను హాస్పిటల్ అమలు చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో నాణ్యతతో కూడిన దంత సంరక్షణ కోసం పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అధునాతన దంత చికిత్సలను మరింత మందికి అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఈ విస్తరణకు కారణమని తెలిపారు. పుప్పాలగూడ క్లినిక్ అల్ట్రా ఆధునిక దంత సంరక్షణ అందించనుందన్నారు. అందమైన, ఆరోగ్యకరమైన చిరునవ్వుల కోసం రోగులకు స్నేహపూర్వక వాతావరణంలో అత్యుత్తమ సంరక్షణే లక్ష్యమన్నారు. డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్‌ను ఇతరుల నుంచి భిన్నంగా ఉంచేది ఏమిటంటే.. ఆవిష్కరణ, రోగి సంతృప్తి, దంత సంరక్షణలో శ్రేష్ఠత అన్నారు. నగరం అంతటా అనేక కేంద్రాలతో డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్ ప్రతి రోగి ప్రత్యేక అవసరాలను తీర్చే సమగ్ర దంత సేవలను అందిస్తుందని చెప్పారు.

ఈ సందర్భంగా డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్ చీఫ్ కాస్మెటిక్ డెంటల్ ఇంప్లాంటాలజిస్ట్, ఓరల్, మాక్సిల్లోఫేషియల్ ప్రోస్టోడాంటిస్ట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్ హైదరాబాద్‌లో దంత సంరక్షణలో ముందంజలో ఉందన్నారు. నాణ్యమైన దంత సంరక్షణ అందించాలన్న దృఢ సంకల్పం, అంకితభావం, సాంకేతిక పురోగతితో ముందుకు వెళ్తుందన్నారు. అధునాతన దంత సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కట్టుబడి ఉందన్నారు.

# నేడు వికారాబాద్‌లో మెగా జాబ్‌మేళా

- ప్రారంభించనున్న స్పీకర్ ప్రసాద్ కుమార్
- జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 22): నేడు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం ఎదురుగా గల గౌలికార్ నర్సింగ్ పంక్షన్‌హాల్‌లో జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో టిజి స్టేప్ సంస్థ వారు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్‌మేళాను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నేడు ఉదయం 10:00 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ మెగా జాబ్‌మేళాలో దాదాపు 60 పైగా కంపెనీలు పాల్గొంటు న్నాయి. ఈ మెగా జాబ్‌మేళా ద్వారా 5వేల ఉద్యోగాలు భర్తీ కానున్నాయి. ఈ జాబ్‌మేళాకు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన 0–పిజి వరకు అర్హత కలిగిని నిరుద్యోగులు పాల్గొనవచ్చు. కావున జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగులు మెగాజాబ్‌మేళాలో పాల్గొనాలని సంబంధిత శాఖ అధికారులు కోరుతున్నారు.

# మిట్ట కంకల్‌లో ఘనంగా ఏరువాక పౌర్ణమి

- పాల్గొన్న మాజీ సర్పంచ్ శ్యాం కుమార్, గ్రామస్తులు



పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 22): మండల పరిధిలోని మిట్ట కంకల్ గ్రామంలో మాజీ సర్పంచ్ శ్యాం కుమార్ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రైతులు కాడేద్దులను అందంగా అలంకరించి పూజలు చేశారు. డప్పు చప్పుల నడుమ ఎడ్లబండ్లతో దేవాలయాల నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీలు నిర్వహించారు. రైతులు పొలాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరంలో వర్షాలు బాగా పడి రైతులు పంటలు బాగా పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మాణిక్యం, శ్రీకాంత్, రాజు, అంజలయ్య, రమేష్, శంకరయ్య, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 22): కొడంగల్ మండల పరిధిలోని రావుల్‌పల్లి, టేకుల్‌కోడ్, పెద్దనందిగామ, కొడంగల్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు

# అనారోగ్యంతో మాజీ వార్డు సభ్యుడు మృతి

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 22): గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కొడంగల్ పట్టణంలోని షాబజార్‌కు చెందిన మాజీ వార్డు సభ్యుడు ఎండీ.బషీరుద్దీన్ హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల మైనారిటీ నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం కొడంగల్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు మైనారిటీ నాయకుడు ఎస్ఎం.గౌసన్ తెలిపారు

# డివిజన్‌లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం

## జిహెచ్ఎంసి,జలమండలి అధికారులతో పర్యటించిన కార్పొరేటర్ ఉప్పలపాటి





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీలో నెలకొన్న సమస్యలపై శనివారం స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జిహెచ్ఎంసి అధికారులు పర్యటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఈఈ రాజు, జలమండలి డిజిఎం నాగప్రియ ,మేనేజర్ సునీత,ఏఈ దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలలో తలెత్తినటువంటి డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, అధికారులకు సూచించానని అన్నారు. నూతనంగా నిర్మాణం చేపట్టబోయే యుజిడి , సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను త్వరగా చేపట్టాలని నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని , నాణ్యత విషయంలో ప్రమాణాలు పాటించాలని అన్నారు. పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కార్పొరేటర్ శ్రీకాంత్ సూచించారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీసహకారంతో శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు నవీన్, లింగయ్య, ఎస్ఆర్పి కనకరాజు, మహేష్, స్థానిక నాయకులు లక్ష్మణ్ గౌడ్ , కెఎస్ఎన్ రాజు, లావణ్య, వరలక్ష్మి, తిమ్మ రాజు,నరేష్ నాయక్, వెంకటేష్ గౌడ్ దుర్గేష్, జూపల్లి శంకర్, హైటెక్స్ రాజు, ఎం రాజేష్, శ్రీశైలం, రవి ,అశోక్, జ్యోతి, లక్ష్మి, మహేష్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని చిట్టి చదువు కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 22) : మండల పరిదిలోని పాతకోంటతాండ గ్రామానికి చెందిన చిట్టీ అనే విధ్యార్థిని అమ్మ నాన్న మృతి చెందడంతో తన తాతయ్య వద్దనే ఉంటు చదువుకుంటుంది. 5వ తరగతి వరకు గ్రామంలోనే చదువుకున్న చిట్టి ఆపై చదువుల కోసం తాతయ్య ఆర్థిక ఇబ్బందులతో సతమత అవుతుండగా గ్రామ నాయకుల సహకారంతో తలకొండపల్లి జడ్పీటీసి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్‌ను శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కలవడం జరిగింది. జడ్పీటీసి ఉప్పల వెంకటేష్‌ను కలసిన విధ్యార్థిని చిట్టి తాతయ్య తన ఆర్థిక పరిస్థితిని వివరించి చిన్నారి పై చదువులకు ఆర్థిక సాయం కోరగా వెంటనే స్పందించిన మీషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్, తలకొండపల్లి జడ్పీటీసి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ విధ్యార్థిని చిట్టి పై చదువులకు తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఆర్థిక సాయం అందజేస్తానని హామి ఇస్తు ఆమన్‌గల్లు మండల కేంద్రంలోని ప్రజ్ఞ స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి 6వ తరగతిలో అడ్మీట్ చేశారు. ఈ సందర్బంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ తన ట్రస్టు ద్వార వేల మంది నిరుపే విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో స్వంత డబ్బులు ఫీజులుగా చెల్లించి చదివిచడం జరుగుతుందన్నారు. ఎవరైన తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థు ఆర్థిక ఇబ్బందులతో పై చదువులు చదువలేని పరిస్థితులలో ఉంటే తన వద్దకు వచ్చినట్లైతె వారికి చేయూత అందించడం జరుగుతుందన్నారు.

## ఆనంద్ ఆత్మకు శాంతి చేకూరాలి



మణికొండ, మేజర్ న్యూస్(జూన్ 22)ః మణికొండ మున్సిపల్‌లోని ఆకస్మాత్తుగా మరణించిన మున్సిపల్ కార్మికుడు ఆనంద్ ఆత్మకు శాంతి చేకూరాలని సిఐటియు నాయకులు మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ శనివారం ఆనంద్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వర్కర్స్‌కి కనీసం 10లక్షల రూపాయల ఇన్సురెన్సూ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ కార్మికులందరికి పర్మినెంట్ చేయాలని, 26వేల కనీసం వేతనం సుప్రీంకోర్డు తీర్పు ప్రకారం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, మహేష్, జుబేద్, సాయి, శేఖర్, ఉదయ్, శ్రీ విద్య, అమృత, అంశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ బుర్ర మహేందర్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుర్ర మహేందర్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మ శ్రీహిల్స్ కాలనీ అధ్యక్షులు కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అవరోధించాలి








శంకరపల్లి మేజర్ న్యూస్( జూన్ 22) విద్యార్థులు బాగా చదువుకొని ,జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోదించాలని టర్కీ దేశపు రాయబారి యల్మాన్ వోకన్ అన్నారు. జన్వాడ గ్రామంలోని పద్మా రవీందర్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో శనివారం వాల్మీకి ఫౌండేషన్ 16వ వార్షికోత్సవ సందర్భంగా మండలంలోని 25 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్యాగులు నోట్ పుస్తకాలు స్టేషనరీ వస్తువులు లైబ్రరీ పుస్తకాలు, అమ్మాయిలకు సైకిల్ శానిటరీ ప్యాడ్లు తదితర వాటిని అందజేశారు. ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు సాగి అనుకున్నది సాధించాలని సూచించారు. పట్టుదల శ్రమ అంకిత భావం క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వాల్మీకి ఫౌండేషన్ చేయూతను అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ మంజుల, ప్రముఖ అంకాలజీ డాక్టర్ రోహిణి రేగంటి, వివేక్ వర్మలు, వాల్మీకి ఫౌండేషన్ అధ్యక్షులు సూర్య గణేష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరికృష్ణ, సంయుక్త కార్యదర్శి పుష్ప, వైస్ ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ నాగేందర్ గౌడ్, మాజీ సర్పంచులు రవీందర్ గౌడ్, లలిత నరసింహ, మండల విద్యాధికారి అక్బర్, ప్రధానోపాధ్యాయులు నరహరి జయసింహారెడ్డి, నర్సింగ్ రావు. ఉపాధ్యాయులు మర్పల్లి అశోక్, తాహెర్ ఆలీ, శ్రీనివాస్, వెంకటేష్, సంజీవ్ కుమార్, ప్రభాకర్, రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# పట్టాలు ఇచ్చిన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**★సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 22): ఇళ్ళు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇచ్చిన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామ్ చందర్ డిమాండ్ చేశారు. పట్టాలు ఇచ్చిన వారి స్థలాలు చూపించాలని ఆర్‌డీవో సూరజ్‌కుమార్‌కు వినతిప్రతం అందజేశారు. ఈసందర్భంగా వారు వివరిస్తూ.... కందుకూరు రెవెన్యూలోని 788, 107 సర్వే నంబర్లలో గతంలో ఇంటి స్థలాలు ఇచ్చారని, కాని నేటి వరకు ఇంటి స్థలాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని తెలిపారు. ఎంతో మంది నిరుపేద కుటుంబాలు ఇళ్ళులేక అవస్థలు పడుతున్నారని, అద్దె ఇండ్లలో ఉంటూ, అద్దె చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కనీసం కబ్జా చూపించి గుడిసే వేసుకునే అవకాశం లభిస్తే సొంత ఇంటి కల నేరవేరినట్లు అవుతుందని తెలిపారు.పేద వారిని దృష్టిలో పెట్టుకుని త్వరలో ఇంటి స్థలం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బుడ్డీరపు శ్రీనివాస్,అంకగల్ల కుమార్, బుట్టి బాల్‌రాజ్, గుడిసెల కమిటి అధ్యక్షుడు ఆర్.శేఖర్, జి.సత్తయ్య, మహిళలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు వేయాలని డిప్యూటీ మేయర్‌ను కోరిన కార్పొరేటర్ ప్రశాంత్‌నాయక్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ అపోలో ఫార్మసీ నుంచి వివేకానంద విగ్రహం వరకు రోడ్డు నూతన సీసీ రోడ్డు వేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి, కమిషనర్‌లను కార్పొరేటర్ ప్రశాంత్‌నాయక్ కోరారు. ఈ మేరకు కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసీ రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాల కారణంగా రోడ్డంతా గుంతలమయంగా మారిపోయిందన్నారు. దీంతో ప్రయాణికులు ప్రయాణాలు సాగించాలంటే ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.






## సోఫ్ ఇంటర్నేషనల్ జనరల్ నాలెడ్జ్ ఒలంపియాడ్ సన్‌సిటీ గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 22) : సోఫ్ ఇంటర్నేషనల్ జనరల్ నాలెడ్జ్ ఒలంపియాడ్ 2023-24 పోటీలో సన్‌సిటీ గౌతమ్ మోడల్‌పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఉత్తమ ప్రతిభను కనబరిచి అత్యధిక మెడల్స్‌ను అందుకున్నారు. ఈ క్రమంలో జనరల్ నాలెడ్జ్‌లో తెలంగాణ రాష్ట్రంలోనే 19 వ ర్యాంకు సర్టిఫికేట్‌ను పాఠశాల కరస్పాండెంట్‌అశోక్ గజ్రే అనిరుధ్ అనే విద్యార్థికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ మోడల్‌పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు అందరు తమ ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి

- పోలీస్ అధికారులు ఉల్లాసంగా,ఉత్సహంగా పనిచేయాలంటే ఫిట్‌గా ఉండాలి
- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



మాట్లాడుతున్న ఎస్పీ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్22)ః పోలీస్ అధికారులు అందరు తమ ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.శ నివారం ఆయన వీక్లీ పరేడ్ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ నందు వీక్లీ పరేడ్ ను పరిశీలించి, పోలీస్



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి

సిబ్బంది అధికారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ముందుగా పరేడ్ కమాండర్ ఆర్ఐ అంజాత్ పాషా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డికి గౌరవ వందనం చేసిన తర్వాత జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పరేడ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్క పోలీస్ అధికారి తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రతి రోజు వ్యాయామం కొరకు సమయం కేటాయించుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యం కావున మనం ఆరోగ్యం గా ఉన్నపుడే మనం సక్రమంగా విధులు నిర్వహించవచ్చు మరియు మన కుటుంబాన్ని కూడా బాగా చూసుకోవచ్చునని తెలిపారు.పోలీస్ అధికారులు చురుకుగా, ఉల్లాసంగా,
ఉత్సహంగా పని చేయాలంటే ఫిట్ గా ఉండటం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఆర్ఐలు అంజాత్ పాషా, దేవిడ్ విజయ్ కుమార్,ఆర్ఎస్ఐ లు, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత కోల్కొందలో ధారుణ హత్య



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జూన్ 22)ః పాత కొల్కొంద గ్రామానికి చెందిన బండారి శ్రీనివాస్ ను హత్య చేసిన సంఘటన మోమిన్ పెట్ మండల పరిధిలో చోటుచేసుకుంది. శుక్రవారం మండల పరిధిలోని పాత కోల్ కుంద గ్రామానికి చెందిన బండారి రాజశేఖర్ తన పని ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్లగా తన ఇంట్లో డబ్బులు తీసుకున్నాడనే అనుమానంతో బండారి శ్రీనివాస్‌తో గొడవపడ్డారు. గొడవ జరుగుతుండగా వారి యొక్క అన్నయ్య నర్సింలు గొడవ విడిపించాడు. మళ్లీ కొంత సమయం తర్వాత గొడవకుదిగి బండారు రాజశేఖర్ కర్రతో బండారు శ్రీనివాస్‌పై దాడి చేశాడు. దీంతో తలకు, చేతులకు, కాళ్లకు, శరీర ఇతర భాగాలపై భలంగా కొట్టడంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. మరుసటి రోజు తన పెద్దన్న నరసింహులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బండారు శ్రీనివాస్ మరణించాడు. మృతుడి భార్య బండారి స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆంజనేయులు, ఎస్ఐ అరవింద్ తెలిపారు.

# రవీందర్ కుమార్ శర్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

- విద్యార్థి ప్రజా సంఘాల డిమాండ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 22)ః తాండూర్ మండలం పరిధిలోని ఉదండాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న శరత్ అనే అబ్బాయిని బుడుగక జంగం కులానికి చెందినందుకు బోనఫైడు, కులనీ, ఆదాయం, సర్టిఫికెట్ కోసం తీసుకుపోయినందుకు విద్యార్థి పేరు తొలగించినమని శరత్ అనే విద్యార్థిని తండ్రి రాములును కులం పరంగా అవమాన పరుస్తూ ప్రభుత్వ స్కూల్లో అడ్మిషన్ తీసుకోకుండా అవమానకరంగా మాట్లాడి నా ప్రధానోపాధ్యాయులు రవీందర్ కుమార్ శర్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఒకవైపు బడిబాట కార్యక్రమం తో బడి బయట ఉన్న విద్యార్థులని బడిలో చేర్పించుకోవాలని కార్యక్రమాలు ప్రభుత్వం జిల్లా అధికారులు నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థిని అడ్మిషన్ నుండి తొలగించి అవమానపరిచి తీవ్ర ఇబ్బందుల గురిచేసిన రవీందర్ కుమార్ శర్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల నాయకులు విద్యార్థి సంఘం నాయకులు దీపక్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి
- సైబేజ్ ఆశ సాఫ్ట్వేర్ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సురేష్



పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 22)ః విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సైబేజ్ ఆశ సాఫ్ట్వేర్ కంపెనీ సీనియర్ సిఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సోమన్ గుర్తి,దేవనోని గూడ, కేరవెల్లి, సిరిగాయపల్లి తదితర గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో 1- 5వ, తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 250 బ్యాగ్స్ జామెట్రీ బాక్స్ వాటర్ బాటిల్స్ స్కెచ్ పెన్స్ పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు పాఠశాలలకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు తమ కంపెనీ సిద్ధంగా ఉందన్నారు. మును ముందు పాఠశాలల అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తామని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ దేవేంద్ర, సత్య సాయిరాం, కార్తీక్, సాయి, రాజశేఖర్, శిల్కి, గుల్షన్, శక్తి, రశ్మిత, సంతోష్, సీతారామరెడ్డి, మాజీ సర్పంచ్ కలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయ, రాకేష్, నరేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు అన్నదానం చేయడానికి ముందుకు రావాలి

- అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది
- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ వెల్లడి



అన్నదానం చేస్తున్న విఠల్ నాయక్

తాండూరు,మేజర్‌న్యూస్(జూన్ 22):
ప్రతిఒక్కరు అన్నదానం తోపాటు సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని గన్గాపూర్ లో వెలసి ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో శనివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతిఒక్కరు అన్నదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆయన వెల్లడించారు. సేవ కార్యక్రమాలు చేయడానికి కూడా ప్రతిఒక్కరు ముందుకు రావాలని,అప్పుడే నిస్వార్థ సేవ కలిగి ఉంటుందని ఆయన అన్నారు. మనం ఇతరులకు మంచి చేస్తే మనకు దేవుడు మంచే కలిపిస్తాడాని ఆయన పేర్కొన్నారు. ఆలయ పూజారులు విఠల్ నాయక్ కు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో విఠల్ నాయక్ మిత్రబృందం,తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు- అండగా ఉంటా

- అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జన్నే నాగప్పను పరామర్శించిన ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 22)ః తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప అనారోగ్యంతో గత వారం రోజుల క్రితం హైదరాబాదులోని శ్రీకర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి శనివారం ఆస్పత్రికి వెళ్లి తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప ను పర్మర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అధైర్య పడవద్దు నాగప్ప కు అన్ని విధాలుగా ఆదుకుంటామని మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడారు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయక సహకారాలు అందిస్తాం పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయనతో పాటు కరణం పురుషోత్తం రావు ఉన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- పాంబండ గిరి ప్రదక్షిణలో భక్తులు



గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 22)ఃఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై కోలువై ఉన్న శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి స్వాగత ద్వారం వద్ద ప్రత్యేక పూజలు చేసి నాలుగు కిలోమీటర్ల మేర కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీరామచంద్రుడు స్వయంగా ప్రతిష్టించిన రామలింగేశ్వర స్వామి కొలువైన ఉన్న పాంబండకి ప్రదక్షిణ చేస్తే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవా కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా జడ్జి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్22)ః జిల్లాలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి శనివారం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ - సెషన్ జడ్జ్ సున్నం శ్రీనివాస్ రెడ్డిని పుష్ప గుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.



జడ్జికి బోకే అందజేస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి

# నీట్ స్కాం పై దేశ ప్రధాని ఛాయ్ పే చర్చా కార్యక్రమం ఎప్పుడు నిర్వహిస్తారు...?

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముట్టడి విజయవంతం - విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సంయుక్త డిమాండ్





హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థులు భవితవ్యం పై నోరు మెదపని కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదని విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సంయుక్త డిమాండ్ చేశారు. నీట్ యూజీసీ పరీక్షా అంశంపై స్పందించాలని విద్యార్థి, యువజన సంఘాల నేతలు నిన్న కిషన్ రెడ్డి ని అపాయింట్మెంట్ కోరగా ఆహ్వానం అందలేదు, అందుకు నిరసనగా శనివారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కిషన్ రెడ్డి ఇంటి ముట్టడి చేపట్టగా,తోపులాట జరిగింది. పోలీసులు అరెస్ట్ చేసి నల్లకుంట పోలీస్ ఠాణాకు తరలించారు. కిషన్ రెడ్డి కి గనుల వేలం పాటపై ఉన్న శ్రద్ధ, లక్షలాదిమంది విద్యార్థులు అంశంపై లేకపోవడం సిగ్గు చేటు అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ కి నీట్ పేపర్ లీకేజీ అంశంపై ఛాయ్ పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించేలా కిషన్ రెడ్డి మోడీని అడగాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను మరల నిర్వహించాలని, పరీక్ష నిర్వహణలో పారదర్శకత లేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించ కుంటే పోరాటాలను మరింత ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు.అరెస్ట్ అయిన నేతలను సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. సుమారు 120మందికి పైగా అరెస్ట్



కావడం జరిగింది.(ఎన్.ఎస్.యు.ఐ) అభిజీద్ యాదవ్, విష్ణు వర్ధన్, విధుర్, (ఏ.ఐ.ఎస్.ఎఫ్) గ్యార క్రాంతి, నెల్లి సత్య, చైతన్య, వంశి, (ఎస్.ఎఫ్.ఐ)రజినీ కాంత్, అశోక్ రెడ్డి, లెనిన్, స్టాలిన్, (పి.డి.ఎస్.యు) ఎస్. నాగేశ్వర రావు, సుమంత్, రుక్మత్ పాష, కోటి, వి.జె ఎస్, ప్రశాంత్, నరేందర్, దిలీప్, శేఖర్, (పి.డి.ఎస్.యు) శ్యామ్, శ్రీనివాస్, ఆసిఫ్, గౌతం, (ఏ.ఐ.వై.ఎఫ్) నెర్లకంటి శ్రీకాంత్, శ్రీమన్, మాజిద్, కళ్యాణ్, (డి.వై. ఎఫ్.ఐ) కోట రమేష్, ఎండి జావెద్, హష్మీబాబు, క్రాంతి, (పి.వై.ఎల్) ఎం. రవి కుమార్, బి.ఎస్ కృష్ణ, కొల్లూర్ భీమేష్, (వై.జె.ఎస్) వీరన్న, జీవన్, కొత్త రవి, సుశీల్ లు పాల్గొన్నారు.

## చొప్పదండీ ఎమ్ఎల్ఏ మేడిపల్లి సత్యంకు సి. ఎమ్. రేవంత రెడ్డి పరామర్శ



ఆల్వాల్, మేజర్ న్యూస్ : చొప్పదండి ఎమ్. ఎల్. ఏ., చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ను తాను నివాసం ఉంటున్న ఆల్వాల్ లోని పంచ శీల అపార్ట్మెంటూ కు శనివారం ముఖ్యమంత్రి రేవంత రెడ్డి , వచ్చి పరామర్శించారు. గురువారం ఎమ్. యే. ఏ., మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి కడుపునొప్పిని భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన విషయం తీలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత రెడ్డి, స్థానిక మాజీ ఎమ్. ఎల్. ఏ., మైనాంపల్లి హన్మంత్ రావు, ఇతర కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలసి సత్యం ను పరామర్శించి ఆయన రూపాదేవి చిత్రపటానికి పూలను సమర్పించి నివాళులు అర్పించారు. సత్యం రూపాదేవిలా సంతానం అయిన ఇదారు పిల్లలను దగ్గరకు తీసుకోని ఓదార్చారు. సత్యం కుటుంబ సభ్యులకు తానాప్రాఘాద సానుభూతి తెలిపారు. కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## గోషామహల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జీ, మేజర్న్యూస్ఃగోషామహల్ ఏమెల్యే టి. రాజాసింగ్ శనివారం నియోజ కవర్గం లోని ము క్తార్గంజ్లో రూ. 25లక్షల వ్యయంతో సి.సి. రోడ్డు,మెర్రం బస్తీలో రూ. 11లక్షల వ్యయంతో వర్షపునీటి కాలువల నిర్మాణం పనులు, పూల మార్కెట్లో రూ. 12 లక్షల వ్యయంతో కొత్త పైప్లైన్ నిర్మాణం,రూ. 26లక్షల వ్యయంతో మార్కెట్లోనే నూతనంగ సి.సి. రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ఏమ్మెల్యే టి. రాజాసింగ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శంకర్ యాదవ్,రాకేష్ జైస్వాల్తోపాటు బి.జె.పి.పార్టీల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే రాజాసింగ్,ప్రత్యేకంగా మేడ్చల్ ప్రాంతంలో ఓ నగల దుకాణంలోకి దుండగులు బుర్ఖాలు ధరించి,దుకాణంలోను లూటీ చేయడమేగాక, షాపు యాజమాని శేషారాంజీ చౌదరీని కత్తితో దాడి చేయడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని ఆయన పరామర్శించారు.

## మేల్కోటి పార్కులో వాకర్స్ బాత్రూంల ప్రారంభోత్సవం

- రూ.5 లక్షల హెచ్ఎండిఏ నిధులతో నిర్మాణం
- ప్రారంభించిన కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విటల్వాడీలోని మేల్కోటి పార్కులో ఐదు లక్షల హెచ్ఎండిఏ నిధులతో నిర్మించిన బాత్రూములను వాకర్స్ తో కలిసి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్ ప్రారంభించారు. శనివారం ఉదయం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ తో కలిసి కార్పొరేటర్ మాట్లాడారు... పార్క్ కు ఉదయం వచ్చిన వాకర్స్ సరైన వాష్రూమ్స్ లేక ఇబ్బందులు పడటం గమనించామన్నారు. పిల్లలు, పెద్దలు, వృద్ధులు, మహిళలు తమ ఆరోగ్య రక్షణ కోసం వాకింగ్ ,చిన్న చిన్న వ్యాయామాలు చేస్తూ తమ ఆరోగ్యమే మహాభాగ్యంగా చూసుకుంటున్నారని తెలిపారు. కానీ పాలకులు మారిన పార్కులో కనీస సౌకర్యాలు లేకపోవడం తమను బాధించిందన్నారు. వాకర్సు సైతం పార్కు సమస్యలను తమ పరిశీలనకు తెచ్చారని అన్నారు. మహిళలు ప్రధానంగా సరైన బాత్రూంలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు గుర్తించామన్నారు. దీంతో తాము ఐదు లక్షల హెచ్ఎండిఏ నిధులతో అత్యాధునిక బాత్రూములను అధికారుల సహకారంతో సకాలంలో నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. ఈ బాత్రూమ్ లను వాకర్స్ తో కలిసి ప్రారంభించడం తమకు అత్యంత ఆనందంగా ఉందని పేర్కొన్నారు. త్వరలో పార్కులో జిహెచ్ఎంసి సహకారంతో మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భూషణ్ రావు సమస్య వెంటనే పరిష్కరించిన కార్పొరేటర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు భరద్వాజ్, రాంరెడ్డి ,రవీందర్ ,వాసు, రాజు, సురేష్, పురుషోత్తం ,అభిషేక్ ,ప్రియా రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లంగర్హౌజ్ బస్తీలో పర్యటించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జీ, మేజర్న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్ మోహి యుద్దీన్ శనివారం కార్వాన్ నియో జకవర్గం లోని పలు బస్తీల్లో పాద యాత్రచేసి, స్థానికులు ఏదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగితెలు సుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు తాము ఏదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్,పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ" యోగా ఉత్సవ్ మిథాని





హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిథాని), రక్షణ మంత్రిత్వ శాఖ, ఆన్లైన్ ఆఫ్లైన్ ఫార్మాట్లను మిళితం చేస్తూ, జూన్ 18 నుండి 21, వరకు "యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ" అనే అంశంపై యోగా ఉత్సవ్ను నిర్వహించింది. మిథాని సిఎండీ డాక్టర్. సంజయ్ కుమార్ ఝా, శుక్రవారం, వెబ్ ఎక్స ద్వారా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు, యోగా శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ప్రశాంతతను పెంపొందిస్తుందని, రోజువారీ పనులకు నిరంతర శక్తినిఅందజేస్తుందని ఉద్ఘాటించారు. కంపెనీ పురోగతికి సానుకూలంగా దోహదపడే యోగాను జీవిత మార్గంగా స్వీకరించాలని ఉద్యోగులందరినీ ఆయన ప్రోత్సహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ (ప్రొడక్షన్ అండ్ మార్కెటింగ్) ముత్తుకుమార్ తన శుభాకాంక్షలను తెలియజేశారు. నిశ్చల జీవన శైలిని శక్తివంతంగా మార్చడానికి, శారీరక ఆధ్యాత్మిక ఎదుగుదలను ప్రోత్సహించడానికి యోగాను సమర్థవంతమైన సాధనంగా హైలైట్ చేశారు.ఆరోగ్యకరమైన వర్క్ఫోర్స్ పెరిగిన ఉత్పాదకతతో నేరుగా సంబంధం కలిగి ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు.జనరల్ మేనేజర్ (మానవ వనరులు) ఎ. రామకృష్ణారావు వ్యక్తిగత, కుటుంబ సంస్థాగత శ్రేయస్సు కోసం ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రతి మిథాని ఉద్యోగి సంస్థ యొక్క కుటుంబానికి అంతర్భాగమని నొక్కి చెప్పారు, వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడటానికి యోగా డే వంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించడానికి కంపెనీ నిబద్ధతను పునరుద్ఘాటించారు.అనూప్ కుమార్ మండల్, అదనపు జనరల్ మేనేజర్ (డౌన్స్ట్రీమ్-మెయింటెనెన్స్) మార్గదర్శకత్వంలో, మిథాని నాలుగు రోజుల పాటు "యోగా - స్వీయ సమాజం కోసం"అనే అంశంపై విస్తృతమైన ఆన్లైన్ ఆఫ్లైన్ యోగా సెషన్లను నిర్వహించింది. జూన్ 20,న హైదరాబాద్లోని రామకృష్ణ మఠానికి చెందిన ప్రఖ్యాత యోగా థెరపిస్ట్ ఎన్ వి. అనుపమ "మహిళా సాధికారత కోసం యోగా" అనే అంశంపై ఉపన్యాసంతో సహా ప్రత్యేక సెషన్లలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా సమతుల్య పోషణ ద్వారా జీవనశైలిని స్వీకరించడానికి అనుపమ హాజరైన వారిని ప్రేరేపించారు. ఎంపీ రమేష్, డిజిఎం (ఇంఛార్జి-సెక్యూరిటీ, సిఓ ఈ), ఏ ఆర్ రష్మి (మేనేజర్ ఎచ్.ఆర్), పి. సునీల్ కుమార్ (డిప్యూటీ మేనేజర్ ఎచ్ ఆర్), పవన్ కుమార్ (డిప్యూటీ మేనేజర్ సిఓఈ), రాఘవేంద్ర (అసిస్టెంట్)ల అంకిత ప్రయత్నాల వల్ల ఈవెంట్ విజయవంతమైంది. పరిపాలన),అంతర్జాతీయ యోగా దినోత్సవం శాంతి పాథ్ జాతీయ గీతంతో ముగిసింది

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

-యోగాతోనే మానసిక, శారీరక దృఢత్వం -స్ఫూర్తి సేవా సమితి

అధ్యక్షులు కె. సంజయ్కుమార్



వనస్థలిపురం,వేంజర్ న్యాస్ః అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విఎన్ కరాటే అకాడమీ చైర్మన్ నరేందర్ ఆధ్వర్యంలో మన్నెగూడ ఎక్స్ రోడ్ జిఎంఆర్ గార్డెన్స్లో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన రెండు వేలకుపైగా విద్యార్ధులు పాల్గొనగా యోగా గురువు నర్సింగ్ గోయల్ పర్యవేక్షణలో గంట సేపు విద్యార్ధులచే యోగా ఆసనాలను వేయించి యోగా విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్ఫూర్తి సేవా సమితి అద్యక్షుడు కె. సంజయ్కుమార్ పాల్గొని ఆరోగ్యమే మహాభాగ్యం అని, మనిషి జీవితంలో ధనం ఎంత ఉన్నా ఆరోగ్యం బాగా లేకపోతే జీవితం దుర్భరమేనని అందుకోసం ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యం అన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి రోజు ఉదయం గంట సేపు యోగాలోని వివిధ ఆసనాలు, ధ్యానం చేయాలని, అప్పుడే మనలోని బద్ధకం, అలసత్వం పోయి శారీరకంగా, ధృఢంగా ఉంటామన్నారు. తద్వారా మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేదించగలుగుతామని సంజయ్కుమార్ తెలిపారు. గత పది సంవత్సరాలుగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న వి.ఎన్ కరాటే అకాడమీ చైర్మన్, గ్రాండ్ మాస్టర్ నరేందర్ను సంజయ్కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు మినేందర్, జగన్మోహన్రెడ్డి, సిఎన్రెడ్డి, సర్వేశ్వర్రెడ్డి, ప్రభాకర్రెడ్డి, సిహెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు స్వయం ఉపాధియే లక్ష్యంగా సేవా భారతి సేవలు

● సేవా భారతి సేవలు విశ్వవ్యాపితం ● సేవా భారతి సేవలు శ్లాఘనీయం ● సేవా భారతి ఆధ్వర్యంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 22): ప్రముఖ ఎన్జీవో సేవా భారతి ఆధ్వర్యంలో ఎస్పీఎంసీఐఎల్ కంపెనీ సీఎస్సార్ ఆర్థిక సహాయంతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలే లక్ష్యంగా జిల్లాలోని బోయినపల్లి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో జీడీఏ(జనరల్ డ్యూటీ అసిస్టెంట్) విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు మౌలాలిలోని వాత్సల్య సింధు లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీకర ప్రధాన్ ముఖ్య అతిథిగా, న్యూఢిల్లీ రాష్ట్రీయ సేవా భారతి అధ్యక్షులు పన్నా లాల్ జి ఆత్మీయ అతిథిగా, స్కిల్ డెవలప్మెంట్ సీఈఓ ఆశిష్ జైన్ జీ గౌరవ అతిథిగా, తెలంగాణ సేవాభారతి అధ్యక్షులు దుర్గా రెడ్డి, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్ జనరల్ మేనేజర్ దుర్గ ప్రసాద్ ఆచంట హాజరై, అర్హత సాధించిన విద్యార్థినులకు పట్టాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్, చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీకర ప్రధాన్ మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలు గా సేవా భారతి కి సీఎస్సార్ ఆర్థిక సహాయం చేస్తున్నామని, ఈ సంస్థ శిక్షణలో నే కాకుండా అనేక ఆసుపత్రులను సంప్రదించి విద్యార్థినుల ప్లేస్మెంట్ లో కూడా వారు చేస్తున్న కృషిని అభినందిస్తున్నానని అన్నారు. గౌరవ అతిథి గా హాజరైన ఆశిష్ జైన్ జీ మాట్లాడుతూ... స్కిల్ డెవలప్మెంట్ అనేది చాలా ముఖ్యమని ఇది నిరంతర ప్రక్రియ అని మరియు ముఖ్యంగా సమాజంలో అందరిని వారి వారి అభిరుచికి అనుగుణంగా ప్రోత్సాహం అందించాలని అన్నారు, ఈ సందర్భంగా ఒక అమ్మాయి గురించి బ్రిటిష్ హాస్పిటల్ వారు చెప్పిన విధంగా మొత్తం ఆపరేషన్ థియేటర్ లో స్టెరిలైజ్ చెయ్యటంలో తన స్కిల్ గురించి కొనియాడారు. ఈ సందర్భంగా మీరు ఈ ప్రస్థానంలో ఒక పేషెంటుకే కాకుండా ఒక ఫామిలీ కి తోడుగా ఉంటారని, ఇది చాలా విశిష్టమైన అవకాశమని ఇంకా అడ్వాన్స్ కోర్స్ చేస్తూ కెరీర్ లో ఎదగాలని ఆశిష్ జీ విద్యార్థినులతో అన్నారు. ఈ సందర్భంగా వారు సేవాభారతి సేవలను అభినందిస్తూ ఈ రంగంలో ఇంకా పెద్ద ఎత్తున సేవలను అందించాల్సిన అవసరం వుంది అని అది సేవాభారతి లాంటి సంస్థల ద్వారా మాత్రామే సాధ్యమవుతుందని అన్నారు. సేవా భారతి సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను అన్నారు. ఆత్మీయ అతిథిగా హాజరైన న్యూఢిల్లీ రాష్ట్రీయ సేవా భారతి అధ్యక్షులు పన్నాలాల్ జీ మాట్లాడుతూ... ఈ కోర్స్ లో శిక్షణ ద్వారా ఉద్యోగము తో పాటు సేవకు కూడా అవకాశం ఉంటుంది అని, మీరు నివసిస్తున్న బస్తీలలో మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో డాక్టర్స్ మరియు సేవాభారతి తో కలిసి సేవలు అందించడం ద్వారా వ్యక్తిగతంగా ట్రైనింగ్ మరియు సమాజానికి, దేశానికి సేవా చేసినవారు అవుతారని తద్వారా మానసిక వ్యక్తిత్వం పెరిగి ఉల్లాసంగా ఉంటారని అన్నారు.



ఈ సందర్భంగా ఈ రంగంలో సేవ లందించిన విశిష్ట వ్యక్తుల గురించి ప్రస్తావించారు. సేవా భారతి తెలంగాణ టీమ్ ను ప్రత్యేకంగా అభినందించారు. దుర్గారెడ్డి మాట్లాడుతూ... మానవ సేవే మాధవ సేవ అని, బడుగు బలహీన వర్గాల వారికి సేవ అందించడమే తెలంగాణా సేవాభారతి యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ రోజు 90 మంది మహిళలకు స్వయం సహాయక ఉపాధి కల్పించే విధంగా శిక్షణ ముగించి వారందరికీ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. సేవా భారతి డైరెక్టర్ (వైద్యం, స్కిల్ డెవలప్మెంట్) కుల్దీప్ సక్సేనా మాట్లాడుతూ... ఈ జీడీఏ ప్రోగ్రామ్ ద్వారా వీరు నర్సింగ్ అసిస్టెంట్స్ గా అనేక కార్పొరేట్ ఆసుపత్రులలో విలువలతో కూడిన వైద్య సేవలు అందించటంలో ప్రత్యేక శిక్షణ పొందారని, దీనివలన వీరందరూ శిక్షణ అనంతరం వెంటనే ఉపాధి పొందడానికి ఉపయోగపడిందని, అనేక కార్పొరేట్ హాస్పిటల్స్ మరియు హోంకేర్ సర్వీసెస్ కంపెనీలు ఈ సంస్థను సంప్రదిస్తున్నామని, ఇప్పటికే సుమారు 550 మంది మహిళలు ఉపాధి పొందారని అన్నారు. సేవా భారతి నిరుపేదల కోసం 'వైద్య' పరంగా రెండు ఆసుపత్రులు, బస్తీలలో మెడికల్ క్యాంపులు, 'విద్య' పరంగా 15 హాస్టల్స్, 4 స్కూల్స్, ట్యూషన్ సెంటర్స్, 'సామాజిక, స్వాలంభన' లో భాగంగా కుట్టు, ఎంబ్రాయిడరీ,ఏసీ,టివి,వాషింగ్ మెషిన్, రేపర్స్, ఆర్మీ మరియు పోలీస్ ట్రైనింగ్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్, అభ్యాసికాలు మరియు ఇతర కార్యక్రమాలతో సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నిరుపేదలకు అనేక సేవలు సేవా భారతి సంస్థ అందిస్తోంది అని ప్రధాన కార్యదర్శి శ్రీ రామ మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి ప్రతినిధులు విద్యార్థినులు, వారి తల్లితండ్రులు, మహిళలు, సంస్థ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



# పొడిచెత్త తడిచెత్త వేరు చేసి కంపోస్ట్ ఎరువుల తయారి పట్ల ప్రజలకు అవగాహణ కల్పించే విధంగా కృషి

● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 22) : మున్సిపాలిటీ తడి పొడి చెత్తను వేరు చేసి వాటిద్వారా ఎరువుల తయారు చేయడం, ఎస్‌టిపిల ద్వారా మురుగు నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో తడి చెత్త పోడి చెత్తలను వేరు చేసి వాటి ద్వారా కంపోస్ట్ ఎరువల తయారి, ఎస్‌టిపిల ద్వారా మురుగు నీటిని శుద్ధి చేసి ఇట్టి నీటిని చెట్లకు పట్టే విధానాన్ని శనివారం కౌన్సిల్ సభ్యులతో కలసి పరిశీలించి, నిర్వాహన తీరును తెలుసుకున్నారు. ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన చెత్త ద్వారా ఎరువుల తయారి పట్ల ప్రజలలో అవగాహణ కల్పించడంతో పాటు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, నర్రి ధనలక్ష్మి కాశయ్య, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆకిటి శైలజ బాల్‌రెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, నల్లవెల్లి లక్ష్మి శేఖర్, సుర్వి రవీందర్, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, మోటుపల్లి పోచమ్మ, సుర్వి సుధాలక్ష్మి శ్రీనివాస్, బద్దం మమత రాణి, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, శానిటరి ఇన్స్‌పెక్టర్ వాణి, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఇన్ఫోసిస్‌లో చెత్త ద్వారా ఎరువులు తయారిని పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు.



ఇన్ఫోసిస్‌లో చెత్త ద్వారా ఎరువులు తయారి, ఎస్‌టిపి నిర్వాణను పరశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు

## మత్స్య సహకార సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక



మత్స్య సహకార సంఘం నూతన కమిటీ

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 22):కుల్కచర్ల గ్రామ మత్స్య సహకార సంఘం నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షునిగా కాటన్ పల్లి అంజిలయ్య, ఉపాధ్యక్షుడిగా శావుకు చేన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, కమిటీ సభ్యులు గా జెల్ల వెంకటయ్య, చాపల మల్లయ్య, పేర్కంపల్లి మొగులయ్య, గండీ సిద్దయ్య, పగిద్యల లక్ష్మి, కొడిగా రాములమ్మ ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ...మత్స్య సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## బషీరాబాద్ తై బజార్ వారం వారి కూరగాయల సంత వేలం 26కు వాయిదా

● పంచాయతీ కార్యదర్శి కె.జయకర్



బషీరాబాద్,మేజర్‌న్యూస్( జూన్ 22):బషీరాబాద్ 2024-25 ఆర్థిక సంవత్సరమునకు బషీరాబాద్ గ్రామ పంచాయతి యొక్క తై బజార్ (వారం వారి కూరగాయల సంత )బహిరంగ వేలమును శనివారం రోజున ఉదయం 11:00 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించినప్పటి వేలం పాటలో ఎవరు పాల్గొనక పోవడంతో వేలం పాటను ఈనెల 26వ తేదికి వాయిదా వేస్తున్న పంచాయతీ కార్యదర్శి కె.జయకర్ తెలిపారు.

## గ్రామలలో మంచినీటి సమస్య లేకుండా చూడాలి

● ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో

బెన్నూర్ గ్రామంలో బోర్ మోటార్ ప్రారంభం



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 22): పరిధిలోని బెన్నూర్ గ్రామంలోని హరిజన వార్డులో గత కాలంగా మంచినీటి సమస్య ఉన్న విషయం గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న తాండూరు శాసన సభ్యులు మనోహర్ రెడ్డి ఎస్డిఎఫ్ (ఎస్‌డిఎఫ్) నిధుల ద్వారా నూతన బోర్ ను వేయించారు. ప్రతి గ్రామంలో మంచినీటి ఎద్దడి లేకుండా చేస్తానని ఇచ్చిన హామీ ప్రకారంగా తక్షణమే సంబంధిత అధికారుల ద్వారా సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హర్షం వ్యక్తం చేసిన బెన్నూర్ గ్రామస్తులు,నాయకులు బుయ్యాని మనోహర్ రెడ్డి కృతజ్ఞతలు వికాస్ జోషి గ్రామస్తులు తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 22):ఇంట్లో నుండి వెళ్లిన వ్యక్తి అదృశ్యం అయిన సంఘటన శనివారం కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన రేనీ కృష్ణయ్య (35) ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తుండే వాడు కాగా శుక్రవారం ఇంట్లో నుండి బయటకి వెళ్లిన కృష్ణయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువులు, స్నేహితుల దగ్గర వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నారు.

